


# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు

- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



సినిమా రంగంలో విజయావారి బేనర్‌కి ఒక ప్రత్యేకతవుంది. వారు పక్కా సినిమా స్క్రిప్ట్ తయారుచేసుకునిగాని చిత్రీకరణ మొదలుపెట్టే ప్రశ్నే లేకుండా ప్రతి సంవత్సరం సంక్రాంతి కానుకగా సినిమాలు రిలీజు చేసేవారు. భవిష్యత్తులో ఎదురులేని హీరో, హీరొయిన్లుగా ఎదిగినప్రముఖులు, లబ్ధప్రతిష్ఠులు తొలిరోజుల్లో నెలవారీ జీతాలతో 'ఇగో ప్రాబలమ్స్' తలెత్తకుండా దర్శక, నిర్మాతలకి లోబడి క్రమశిక్షణతో ఒకే త్రాటిపై నడిచి పనిచేసేవారు. సాంకేతికబృందం సరేసరి–అంతా కలిసి ఒకే కుటుంబంలా మసలుకునేవారు. అది సినిమాల స్వర్ణ యుగం. అందువల్ల సినిమాచూస్తున్నంతసేపూ వినోదంతోపాటు ప్రేక్షకులు ఆయా పాత్రలతో తాదాత్మ్యంచెంది సన్నివేశపరంగా ఆయా అనుభూతులను నవరసభరితంగా పంచుకోవడం జరిగేది. పాటలుగాని, నృత్యాలుగాని అశ్లీలం చోటుచేసుకోకుండా సందర్భానుసారంగా, సాంప్రదాయరీతిలో పాలల్లో నీళ్ళలాగా కలిసిపోయి ఆహ్లాదాన్ని కలిగించేవి.

హాస్యం పాత్రోచితంగా కథాస్రవంతిలో కలిసిపారేది. వాస్తవికత,నాటకీయత, కాల్పనికత,సృజనాత్మకత సమపాళ్ళలో రంగరించినట్లుగా పడుగుపేకగా సాగేవి. ఒక దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు పోటీపడి నటించడమేగాక డైరెక్టర్ నుండి లైట్‌బోయ్ వరకు కథాచర్చల్లో పాల్గొని శ్రద్ధాసక్తులు చూపేవారు. 'జనం కోరేది మనం చేయాలి' అనే సంకల్పంతో జనరంజకంగా వినోదాన్ని అందించేవారు. 'షావుకారు' మొదలుకొని 'బృందావనం' వరకు ఎన్నో సినిమాలు తదుపరి చిత్రాలకు ఒరవడిగా , గీటురాళ్ళగా వెలిశాయి.(బ్లాక్ బస్టర్ క్లాసిక్స్‌తో పాటు కొన్ని ఫ్లాప్స్ కూడా జతగూడటం అనూహ్యం!)

అంతేకాక 'విజయా పతాక' సినిమాల్లోఎవరినీ నొప్పించకుండా సమకాలీన సాంఘిక సామాజిక సమస్యల ప్రస్తావన ఉండేది. పాటలు సందేశాత్మకంగా ఉండేవి. సంభాషణలు నిజజీవితానికి దర్పణం పట్టేవిగా మలచబడేవి. ఏ పాత్ర నిర్మాణంలోనూ అనౌచిత్యం కనిపించకపోగా, ఆ పాత్రలేనట్లు ఊహిస్తే లోటుగా,వెలితిగా, అసహజంగా అనిపించేది. ఆ 'జిగిబిగి' అంత పకడ్బందీగా ఉండేది. సంభాషణాచాతుర్యానికీ, చమత్కారాలకీ , సామెతలకీ, జాతీయాలకీ, లోకోక్తులకీ, నానుడులకీ కొదవలేదు. మాటలు,పాటలు సానబట్టిన చురకత్తుల్లా పదునుగా, మణిమాణిక్యాల్లా తళుక్కుమంటూ, కొత్త ఆవకాయఘాటులా చురుక్కుమంటూ, తేటతెనుగు తేనెలూరుతూ, భాషనేర్చేవాళ్ళకు పాఠ్యగ్రంథాల్లా ఉండేవి. మచ్చుకి ఒక్క పొల్లుమాటకూడా కానరాకుండా ప్రసిద్ధరచయితలు శ్రద్ధ తీసుకునే వాళ్ళు. పాటలు రసగుళికలే! గాత్రశుద్ధిగల గాయనీ గాయకుల గళాలనుండి జాలువారి అజరామరంగా ఆబాలగోపాలపు నాలుకలపై నర్తించేవి. కళ, ఫొటోగ్రఫీ, సినిమటోగ్రాఫీ బ్లాక్ అండ్ వైట్ రోజుల్లో కూడా అత్యున్నత ప్రమాణాల్లో అబ్బురపాటుగొలిపేవి. సాధారణ ప్రేక్షకుడిని కూడా సహజత్వంతో మొదలుపెట్టి, ఊహాలోకాల్లోకి తీసుకుపోయేవి.అంతర్లీనంగా సమాజానికి మేలుచేసే ఏదో ఒక సందేశం లేకుండా ఏ సినిమా ఉండేదికాదు.

# గుండమ్మ కథ - 14

గోవిందు హాల్లోకి పోయి దుర్గమ్మతో: ఏయ్.డబ్బుకావాలి. పోయి తీసుకురా.

దుర్గ: నాదగ్గిరెక్కడిదీ?

గోవిం: ఆఁ. గుండత్త నాకంతా చెప్పిందిలే. డబాయిస్తూ——తీసుకురా——చాకు చూపిస్తాడు.

దుర్గ: ఒక నోటు తీస్తుంది.

గోవిం: అది చాలదు.

దుర్గ: వందా? ఉండు తెస్తానుండు...లోపలికి వెళ్ళొచ్చి –తీసుకో నాయనా. ఇదంతా నీదేగా? మీ నాన్న నీతో చెప్పలా?

గోవిం: ఏవిఁటది?

దుర్గ: నాకు వెనకా ముందూ ఎవరూలేరు. నిన్ను పెంచుకుని, నా బావ కూతుర్ని నీకిచ్చి పెళ్ళిచేసి నా ఆస్తంతా నీకప్పజెప్పాలని గంపెడాశతోవున్నాను.

గోవిం: ఔనౌను. మానాన్న చెప్పాడు. నేనే మర్చిపోయాను. (అబద్ధాలతో ఆరితేరిన తోడుదొంగలు!)

దుర్గ: చూడునాయనా. డబ్బు వృధాగా ఖర్చుపెట్టకు. నా కష్టార్జితం. (వ్యంగ్యం).

గోవిం: అబ్బే.అలాగే.

★★★

ఔట్ హౌస్‌లో సరోజ కూర తరగబోతూ కత్తిపీటని నొక్కిపెట్టక అది జారిపోతూ వుంటుంది. ఎప్పుడూ వంటింటి మొహం చూడలేదుగా-- తల్లి గారాబంతో.("సంసారం" సినిమాలో background music——సంసారం సంసారం ,ప్రేమసుధాపూరం నవజీవనసారం-సంసారం) swimming pool లో రాజా హాయిగా ఈదుతూ గట్టుపైవున్న సరోజపై నీళ్ళు చల్లుతాడు.——నవదంపతుల సరసాలు. –భోజనాల దగ్గిర——సరో: అబ్బ.

రాజా: ఏం?

సరో: ఒకటే ఉప్పు. ఎలా తింటున్నారండీ?

రాజా: ఏం? బాగానేవుందే?

సరో: అబద్ధం. నేను బాధపడతానని అలా అంటున్నారు. క్షమించండి. చేతకానివంట. మీరు కడుపునిండా తినలేకపోయారు.

రాజా: వంట ముఖ్యంకాదు సరోజా. చేసిపెట్టేవాళ్ళ మనసు ముఖ్యం. ప్రేమతో పెట్టింది ఏదైనా అమృతంతో సమానం.

సరో: మీరెంత మంచివారు?

రాజా: హుఁ. నిన్ను సుఖపెట్టలేకపోతున్నాను.

సరో: ఇప్పుడుమాత్రం నాకేం కష్టం వచ్చింది? ఎంత హాయిగా వున్నాను?

–నేలపై వేరువేరు పక్కలపై——రాజా లేచి నిద్రిస్తున్న భార్యని ప్రేమగా చూస్తాడు.( పాతాళభైరవిలో పాట background music – ఎంతఘాటు ప్రేమయో-ఎంతలేత మోహములో)

★★★

గుండమ్మ ఇంట్లో– దుర్గమ్మ: వచ్చావా నాయనా. రా. నీ కోసమె ఎదురుచూస్తున్నాను.

గోవిందు: ఏవిఁటి సంగతి?

దుర్గ: రాత్రి గుండమ్మ చేసిన అల్లరి ఇంతా అంతా కాదు. నిన్ను పిలిపించానని-ఇల్లంతా దోచుకుంటున్నారు. పోలీసుల్ని పిలిపిస్తానని ఒకటే రాద్ధాంతం. నువ్వు దొంగవంట. ఖూనీకోరువంట. నిన్నూ నన్నూ కలిపి జైల్లో పెట్టిస్తుందంట.

గోవిం: అట్లాగా.

దుర్గ: ఊరికే కూర్చుని ఇల్లంతా దోచింది. ఇప్పుడు నగలుకూడా అమ్మి కూతురికి పంపాలని చూస్తోంది. ఆ నగలు లాక్కుంటేగాని దానిపొగరణగదు. రా.

గోవిం:పద. –పెరట్లో.

దుర్గ: ఏయ్.లోపల దక్కున్నావేం? రావే బయటికి? ఇలా రావే కిందికి. ఏవిఁటే రాత్రి కూశావ్? ఇప్పుడు కుయ్యి? అబ్బాయిని జైలుకి పంపుతావా? ఇప్పుడను చూద్దాం?

గుండమ్మ: నేనెప్పుడన్నాను నాయనా? నేనెప్పుడన్నానే?

గోవిం: అన్లేదూ? ఆ నగలియ్యి.

గుండ: నగలు ఇవ్వను. నిన్ను పోలీసులకి అప్పజెప్తాను.

గోవిం: ఊఁ. ఇవ్వవూ?—చాకుతో బెదిరిస్తాడు. ––తియ్యి.

గుండ: ఇదుగో—గాజులు తీసి ఇస్తుంది.

గోవిం: ఊఁ. గొలుసు. పోలీసుల్ని పిలిపిస్తుందట. దీన్ని లోపలికినెట్టి గొళ్ళెంపెట్టు.

దుర్గ: గుండమ్మని తోస్తూ—ఊఁ పద,

గుండ: అదికాదే—ఇద్దరూ ఆమెని గదిలోకినెట్టి గొళ్ళెం పెడతారు. –హాల్లో—

దుర్గ: చూడునాయనా.ఆ నగలిట్లా ఇయ్యి.

గోవిం: ఆఁ?— క్రూరంగా చూస్తాడు.

దుర్గ: బైట అమ్మితే సరైన ధర రాదు. ఆ డబ్బు నేనే ఇస్తాను.—నగలు తీసుకుంటుంది. (తోడుదొంగలు)

★★★

పాట

పల్లవి :

ప్రేమయాత్రలకు బృందావనమూ... నందనవనమూ ఏలనో
కులుకులొలుకు చెలి చెంతనుండగా... వేరే స్వర్గము ఏలనో
అహహ అహహా...
కులుకులొలుకు చెలి చెంతనుండగా... వేరే స్వర్గము ఏలనో
ప్రేమయాత్రలకు బృందావనమూ... నందనవనమూ ఏలనో
తీర్థయాత్రలకు రామేశ్వరము... కాశీ ప్రయాగలేలనో
ప్రేమించిన పతి ఎదుటనుండగా... వేరే దైవము ఏలనో
అహహ అహహా...
ప్రేమించిన పతి ఎదుటనుండగా... వేరే దైవము ఏలనో
తీర్థయాత్రలకు రామేశ్వరము... కాశీ ప్రయాగలేలనో

చరణం : 1

చెలి నగుమోమే చంద్రబింబమై... పగలే వెన్నెల కాయగా
అహహ అహ అహహ ఆహహ హా

చెలి నగుమోమే చంద్రబింబమై... పగలే వెన్నెల కాయగా
సఖి నెరిచూపుల చల్లదనంతో... జగమునె ఊటీశాయగా
అహహ అహహా...
సఖి నెరిచూపుల చల్లదనంతో... జగమునె ఊటీశాయగా
ప్రేమయాత్రలకు కొడైకెనాలూ కాశ్మీరాలూ ఏలనో

చరణం : 2
కన్నవారినే మరువ జేయుచూ... అన్ని ముచ్చటలు తీర్చగా
అహహ అహ అహహ ఆహహ హా
కన్నవారినే మరువ జేయుచూ... అన్ని ముచ్చటలు తీర్చగా
పతి ఆదరణే సతికి మోక్షమని... సర్వశాస్త్రములు చాటగా
అహహ అహహ హా...
పతి ఆదర ణే సతికి మోక్షమని... సర్వశాస్త్రములు చాటగా
చరణం : 3
తీర్థయాత్రలకు కైలాసాలూ వైకుంఠాలూ ఏలనో
అన్యోన్యంగా దంపతులుంటే భువికి స్వర్గమే దిగిరాదా
ప్రేమయాత్రలకు బృందావనమూ... నందనవనమూ ఏలనో
కులుకులొలుకు చెలి చెంతనుండగా... వేరే స్వర్గము ఏలనో

★★★

(సశేషం)

COMMENTS